

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 22, సెప్టెంబర్ 2025 పేజీలు - 8


## ఈసీయులో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగి కే.భార్గవ్ సస్పెండ్

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ జిల్లా బ్యూరో*



నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఐసీయు విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ కే.భార్గవ్‌ను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆమె సస్పెన్షన్ ఉత్తర్వులను జారీ చేస్తూ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని ఐసియులో పనిచేసే కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమకు ఏప్రిల్ 2025 నుండి ఇప్పటివరకు జీతాలు రాలేదని ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించడం జరిగిందని, ఈ విషయంపై విచారించగా ఐసీయూలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించిన ఆల్ఫా స్వయం శక్తి సంఘం కాంట్రాక్టు పీరియడ్ ఈ సంవత్సరం మార్చి 31తో ముగిసిందని, అయితే 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొత్త ఏజెన్సీకి కేటాయించడం లేదా అదే ఏజెన్సీని రెన్యువల్ చేసే విషయమై సీనియర్ అసిస్టెంట్ కే.భార్గవ జిల్లా ఉపాధి కల్పనా అధికారికి ఎలాంటి ఫైల్‌ను సమర్పించలేదని తెలిపారు. అందువల్ల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం వహించినందుకుగాను తక్షణమే భార్గవ్‌ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు ఆమె వెల్లడించారు. క్రమశిక్షణ చర్యల ప్రక్రియ పూర్తయ్యే వరకు భార్గవ్ సస్పెన్షన్‌లో కొనసాగుతారని, సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా భార్గవ్ కార్య స్థానాన్ని వదిలి వెళ్ళకూడదని కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## సంక్షేమపథకాల అమలులో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ

### – రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్నదని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లబ్ధిదారులకు షాద్‌ముబారక్, సిఎం సహాయనిధి చెక్కులు, దివ్యాంగులకు జీవన భృతి చెక్కులు, మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన 425 మంది మహిళలకు 3కోట్ల 98లక్షల 95 వేల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. దివ్యాంగుల జీవనభృతికింద నలుగురికి ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున రూ.2లక్షలు, సిఎం రిలీఫ్‌ఫండ్ కింద ఒక కోటి 22 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద 3 వేల మందికి 13 కోట్ల 31లక్షలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పిల్లలకు విద్య, వైద్యం,రోడ్లు, వంతెనలు, విద్యుత్ విషయంలో నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో ఉంచుతానని, మహిళలకు సంబంధించి అన్ని పథకాలలో వారిని భాగస్వామ్యం చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, ఆర్డీవో శ్రీనివాసులు,తహసీల్దార్‌లు, ఎంపిడివోలు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా ఎంగిలిపూలు బతుకమ్మ

## యాదగిరిగుట్ట పట్టణంలో అంబరాన్నంటిన ఎంగిలిపూలు బతుకమ్మ సంబరాలు





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులకు బతుకమ్మ సంబరాలు ప్రత్యేకం, అందులో భాగంగా ఆదివారం అమావాస్య ఎంగిలి పూలు బతుకమ్మతో ఈ ఆట ప్రారంభం మొత్తం 9 రోజులు ఈ బతుకమ్మ సంబరాలు జరుపుకుంటారు. తెలంగాణ ప్రముఖ పుణ్య క్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సన్నిధిలో మిగతా 3లో

### ఎంబీసీ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు

## మహాత్మగాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా నామకరణం

### – రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్ ః ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు మహాత్మ గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా నామకరణం చేస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఆదివారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌ర్‌రెడ్డి ఇటీవల మరణించిన గెల్లి అప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచడం అనేది సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, 2017 నుండి కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచేందుకు ప్రయత్నిస్తున్నదని కానీ ఇట్టి విషయం సుప్రీంకోర్టు వ్యతిరేకించడం వలన పెండింగ్‌లో పడిందని, కర్ణాటక ప్రభుత్వం ఎత్తు పెంపు విషయాన్ని మిగతా 3లో

# ఘనంగా ఎంగిలిపువ్వ బతుకమ్మ పండుగ







భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి మండల, పురపాలక కేంద్రంలో ఆది వారము ఎంగిలిపువ్వ బతుకమ్మ పండుగ వాడవాడనా ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా మహిళలు రకరకాల పువ్వులతో భక్తిశ్ర ద్ధలతో బతుకమ్మలను చేసి ఆట పాటలతో కోలా టాలతో ఉత్సాహంగా వేడుకను జరుపుకున్నారు.

**కోదాడ :** బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం ఎంగిలి



బతుకమ్మ తో కోదాడలో మహిళలు అట్టహాసంగా ప్రారంభించారు. బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నాయి. వర్షంలోనూ సైతం మహిళలు బతుకమ్మను ఆడటం విశేషం శ్రీమన్నారాయణ కాలనీలో జరిగిన బతుకమ్మ ఉత్సవాలలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజాలు తెలుసుకొని మాట్లాడాలి

## బిజెపి నాయకులకు కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : నిజాలు తెలుసుకుని మాట్లాడాలని మిర్యాల గూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ నాయకులు అడ్డగోలుగా మాట్లాడటం సరికాదన్నారు. సామాజిక సేవ కార్య క్రమాలతోనే మిర్యాలగూడ ఎమ్మెల్యేగా బత్తుల లక్ష్మారెడ్డి ఎన్నికయ్యారని గుర్తు చేశా రు. రైతుల కోసమే ఎమ్మెల్యే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెండు కోట్ల రూపాయలు ఇచ్చారని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య, చిలుకూరి బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, గుండు నరేందర్, బెజ్జం సాయి, గోదాల జానకి రామ్ రెడ్డి, గొట్టుముక్కల లక్ష్మణ్, ధీరావత్ రమేష్ నాయక్, షేక్ అజారుద్దీన్, సికిందర్, శ్రీనివాస్ రాథోడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేటి నుండి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు

**- ముఖ్య అతిథిగా రానున్న ఎమ్మెల్యే వేముల**

**- ఉత్సవాల నిర్వహణకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు**

**- ఆలయ చైర్మన్ "మారగోని" వెల్లడి**



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణంలోని శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయంలో ఈనెల 22వ తేదీ సోమ వారం నుండి అక్టోబర్ 2వ తేదీ గురువారం వరకు అమ్మ వారి నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిం చనున్నట్లు దేవస్థానం కమిటీ చైర్మన్ మారగోని ఆంజనే యులు గౌడ్ తెలిపా రు. చిట్యాల ఆలయ ఆవరణలో ఆది వారం ఏర్పాట్లు నిర్వహ ణ గురించి ఆలయ కమిటీ డైరెక్టర్లు గంజి వెంక టేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్టా సాయిలు, వనమా నిఖిల్ కుమార్ లతో సమాలోచన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సోమవారం గణపతి పూజ కలశస్థాపనతో ఉత్సవాలు ప్రారంభమ వుతాయని ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విచ్చేసి ఉత్సవాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు పెద్ద ఎత్తున ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతినిత్యం కుంకుమార్చనలు నిర్వహించ బడతాయన్నారు.

**ప్రత్యేక పూజ కార్యక్రమాలు**

ఉత్సవాలలో భాగంగా జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాల గురించి తెలుపుతూ.... 22న సోమవారం గణపతి పూజ కలసిస్తాపన, 24 న బుధవారం 108 రకముల ప్రసాదముల నివేదన, 25న గురువారం 108 రకముల చీరలతో అమ్మవారి అలంకరణ, 26న శుక్రవారం సామూహిక కుంకుమార్చనలు, 29న సోమవారం చిన్నారులచే సరస్వతి పూజ, సాయంత్రం సద్దుల బతుకమ్మ వేడుకలు, 30వ తేదీ మంగళవారం దుర్గాష్టమి, దుర్గా నవగ్రహ హోమము, అక్టోబర్ 1న బుధవారం అమ్మవారి శోభాయాత్ర, రథోత్సవము కళాకారుల ఆటపాటలు, సాంస్కృతిక విన్యా సాలతో కన్నుల పండుగగా నిర్వహించనున్నట్లు చైర్మన్ వివరించారు. ఆయా కార్య క్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సిపిఐ నాయకునికి ఘన నివాళులు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కుదాబక్షిపల్లి గ్రామంలో సీనియర్ కామ్రేడ్ అయితగోని రామచంద్రం పరమపదించారు. విషయం తెలుసుకున్న సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి పార్ధవదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అయితగొని రామచంద్రం మరణం కమ్యూనిస్టు పార్టీకి, కుదాబక్షపల్లి గ్రామ శాఖకు తీరని లోటని పార్టీ పట్ల ఆయన కున్న అంకితభావం, కరుడుగట్టిన కమ్యూనిస్టు వాదిగా ఆయన పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బూడిద సురేష్, ఎరుకల నిరంజన్, జక్కల అంజయ్య, ఇస్కిల్లా మహేందర్ కుదాబక్షపల్లి గ్రామ శాఖ కార్య దర్శి మేతరి యాదయ్య, ఎరుకల యాదయ్య, కొండ్రెడ్డి గిరి, ఎరిజాల మహేందర్, మాజీ ఎంపిటిసి బలరాం, యాట యాదగిరి, గుంటొజు రమేష్, శిరసాల రామలిం గం, బొమ్మర గోని హనుమంతు, ఊరు పక్క గిరీష్, అయితగోని నాగరాజు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కోదాడ, మేజర్‌న్యూస్ : మఠంపల్లి వివేక వర్ధిని హైస్కూల్లో 1976-1977 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం కోదాడ పట్టణంలోని ఎస్వి డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఒకరినొ కరు ఆప్యాయంగా పలకరించుకుంటూ సందడిగా గడిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యతోపాటు నైతిక విలువలకు కట్టుబడి ఉంటేనే జీవితం సాఫీగా సాగుతుందని అన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తు చేసుకొని ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణతోనే తాము ఉద్యోగాలు సాధించి వివిధ రంగాల్లో స్థిరపడ్డామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని సైదేశ్వర రావు, తాటికొండ కృష్ణారెడ్డి, కోటిరెడ్డి, తీగల చంద్రశేఖర్ రెడ్డి, తిప్పన వెంకటరెడ్డి, మధుసూదన్ రావు, సుధాకర్ రెడ్డి, వేణుగోపాలరావు, పుష్ప,దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలకు బాపూజీ చేసిన సేవలు ఎనలేనివి

రామన్నపేట,మేజర్‌న్యూస్ః పద్మశాలీలకు కొండా లక్ష్మణ్‌బాపూజీ చేసిన సేవలు ఎనలేనివని కెఎల్‌బిటి వ్యవస్థాపక అధ్యక్షులు పున్న రమేష్ అన్నారు. ఆదివారం మండలంలోని వెల్లంకి గ్రామంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. చేనేత కార్మికుల సంక్షేమ కోసం బాపూజీ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం 1952లో ఆప్కోను స్థాపిం చారని, ఇతర వృత్తుల వారిని కూడా సహకార రంగ పరిధిలోకి తీసుకవచ్చి ఎంతో మేలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కొంగర గోవర్ధన్, అయిటిపాముల పెద్దులు, వనం పురుషోత్తం, కొంగరి జానయ్య, మిరియాల సత్తయ్య, నరేష్, పున్న వెంకటేష్, రావిటి రమేష్, ఏపూరి సత్యనారాయణ, గంజి భాస్కర్,రుద్ర వెంకటేష్, సత్తయ్య, కొంగర నిరంజన్,పున్న వెంకటేశం, రావిటి సతీష్, రంగయ్య పాల్గొన్నారు.

# జలాల్‌పురం కాంగ్రెస్ గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా గుండ్ల మహేష్ ముదిరాజ్ ఏకగ్రీవ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని జలా ల్పురం గ్రామంలో ఆదివారము కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షుడుగా గుండ్ల మహేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా ఏదుల్లా శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బైరు శివాజీ, సహాయ కార్యదర్శిగా మహంకాళి శ్రీకాంత్, ప్రచార కార్యదర్శిగా వడ్డేపల్లి జగదీశ్వర్, కార్యవర్గ సభ్యులుగా బైరు రామచంద్రం, సయ్యద్ గాలిబ్ సాబ్, మహంకాళి రాములు, జిలకపల్లి నరసింహారెడ్డిలను ఎన్నుకు న్నారు. అదేవిధంగా నూతన యువజన గ్రామ శాఖ అధ్యక్షుడిగా పిట్ట ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బైరు హరి, ప్రధాన కార్యదర్శి బండ బాలకృష్ణారెడ్డి, ఎండి గౌస్ పాషాల ఎన్నుకున్నారు. గ్రామ శాఖ కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా కేసారం శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా పాలకుర్ల ఆగయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా మహంకాళి బుగ్గయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాక మల్లేష్ యాదవ్ వారికి తమ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, జిలకపల్లి దర్శన్ రెడ్డి, నక్కశ్రీనివాస్ రెడ్డి, కేసారం నరేందర్ రెడ్డి, గడ్డం నవీన్, పిట్ట శ్రీనివాస్ రెడ్డి, కేసారం సురేందర్ రెడ్డి, పాలకూర ఉపేందర్, గుండ్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



### షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో

# ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : స్థానిక రాజీవ్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో రైతులకు 2 కోట్ల రూపాయల చెక్కును రైతు సంక్షేమం కోసం మిర్యాలగూడ నియోజకవర్గ లక్ష మంది రైతులకు ఒక్క యూరియా బస్తా ఉచితంగా ఇవ్వాలని కోరిన సందర్భంగా పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేసి ప్రజల ఆశీస్సులు వల్ల ఎమ్మెల్యే గా గెలిచారు అని, ప్రతి యువకునికి ఎమ్మెల్యే ఆదర్శం అని తెలిపారు. వారి పెద్ద కుమారుడి పెళ్లి రిసెప్షన్ రద్దు చేసుకొని ఆ 2 కోట్ల రూపాయలు రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇవ్వడం అభినందించాల్సిన విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్స్ గంధం రామకృష్ణ, రమేష్ నాయక్, షేక్ అబ్దుల్లా,వెంకటేష్ గౌడ్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సికిందర్, బంటు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఆరీఫ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సతీష్ నాయుడు, భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి జాస్తి అమర్ చౌదరి,మండల అధ్యక్షులు వినయ్, వేణు, మహేష్, చింతకాయల సురేష్, యూత్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ చారి, ఇమ్రాన్, చంటి, చిన్న రాజు, తేజ, ప్రశాంత్ రెడ్డి, గిరి, వంశి నాయక్, జాని తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మగాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా నామకరణం

*(మొదటిపేజీ తరువాయి)*

తెలంగాణ ప్రభుత్వం ఖండిస్తున్నదని, ఈ విషయమై సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు సోమవారం రాత్రి సీనియర్ అడ్వకేట్‌లతో ఢిల్లీ వెళ్తున్నామని తెలిపారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా,గోదావరి నీటి హక్కులు తెలంగాణకు దక్కేలా తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని, గత పాలకుల నిర్లక్ష్యంతో తెలంగాణ నీటి హక్కులు కాలరాయడం జరిగిందని, కృష్ణానదిలో 811 టిఎంసీల లో తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రకు 512 టిఎంసీలు కేటాయించేలా గత పాలకులు లిఖితపూర్వకంగా ఒప్పందాన్ని రాసుకున్నారని, కానీ తాము ప్రభుత్వం ఏర్పాటు చేశాక అది ఆమోదితం కాదని కృష్ణా ట్రిబ్యునల్‌లో వాదనలు వినపించామని, మరలా వచ్చేవారం మరోసారి వాదనలు వినిపించబోతున్నామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు గత పాలకుల హాయాంలోనే డిజైన్ చేసి నిర్మించారని, అలాగే వారి హాయాంలోనే కూలిపోయిందని, కాళేశ్వరం నుండి నీరు ఇవ్వకపోయిన తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వ్యవసాయ విస్తీర్ణం పెరిగి ఉత్పత్తి పెరిగిందన్నారు. కాళేశ్వరంపై విజిలెన్స్, జ్యూడిషియల్, ఎన్‌డిఎస్‌ఏ నివేదిక ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే అన్నారం,మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించేందుకు ఎన్‌డిఎస్‌ఏ, జల నిపుణుల ద్వారా ఎలా పునరుద్ధరణ చేయాలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, డాక్టర్ వైయస్‌ఆర్ సిఎంగా ఉన్నప్పుడు తుమ్మడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారని, వాటిని పునః ప్రారంభించేందుకు ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతం నుండి ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపిగా, ఏడు సంవత్సరాలు పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని, ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. పాలకవీడు మండలం జాన్‌పహాడ్‌లో జవహర్‌జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ పనుల పరోగతిని పరిశీలించానని, డిశంబర్ 31 నాటికి ఆ ప్రాజెక్టు పూర్తిచేసి 10 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. చింతలపాలెం మండలం వెల్లటూరు వద్ద ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ద్వారా ఎన్నెస్పీ కాల్వ చివరి భూములు 53వేల ఎకరాలకు సాగునీరు అందించేలా పనులు జరుగుతున్నాయని, దొండపాడులో నిర్మిస్తున్న రాజీవ్‌గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 14వేల ఎకరాలకు నీరు అందుతుందని, ఈ నీరు పులిచింతల ప్రాజెక్టులో విద్యుత్‌ను తయారు చేసిన సముద్రంలో కలిసే నీటిని ఎత్తిపోసి 14 వేల ఎకరాలకు సాగునీటిని అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పట్టణంలో 7.50 కోట్లతో జూనియర్ కళాశాల, రూ.4.50 కోట్లతో డిగ్రీ కళాశాల, 8 కోట్లతో ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్, 7 కోట్లతో ఇరిగేషన్ డివిజన్ కార్యాలయం, 2120 సింగిల్‌బెడ్‌రూం ఇండ్లు, 6 కోట్లతో ఐటిఐ కళాశాల, 40 కోట్లతో అడ్వాన్డ్ టెక్నాలజీ సెంటర్ భవనం తన పర్యటనలో భాగంగా వీటన్నంటిని పరిశీ లించి వాటి పురోగతిపై సమీక్ష నిర్వహించడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు.

### గ్రామీణ ప్రాంత ప్రజలు

# డిసిసిబి బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### - బ్యాంక్ మేనేజర్ బి.రాగిణి



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంత ప్రజలు డిసిసిబి బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలనీ మునుగోడు డిసిసిబి బ్యాంక్ మేనేజర్ బి.రాగిణి కోరారు. ఆదివారం ఆమె మునుగోడు సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి) గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు అనేక రుణ సౌకర్యాలను అందిస్తోందనీ తెలిపారు. రైతులు, మహిళలు, చిన్న వ్యాపారులు, యువత వంటి వర్గాలకు అవసరాలకు అనుగుణంగా రుణాలను మంజూరు చేస్తూ గ్రామీణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందనీ తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేట్ వ్యాపారస్థులను ఆశ్రయించకుండా గోల్డ్ లోన్ గ్రాముకి రూ.7,000 నుండి 7,200 వరకు ఎలాంటి ప్రాసెసింగ్ చార్జీలు లేకుండా గరిష్టంగా 20 లక్షల వరకు ఇస్తున్నామన్నారు. ఇంటి నిర్మాణం కొరకు గ్రామంలోని వ్యవసాయ భూమి తనఖా పెట్టుకుని గరిష్టంగా 25 లక్షల వరకు రుణం సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మహిళా సంఘాల రుణాలు రూ 3లక్షల వరకు వడ్డీ 7%, రూ.3లక్షల నుండి 5 లక్షల వరకు వడ్డీ 8%, రూ.5 లక్షల నుండి 20 లక్షల వరకు వడ్డీ 9.90% సులభమైన వడ్డీ రేట్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ భూములు ఉన్న ప్రతి రైతుకు ఎకరాకు 2 లక్షల మార్టిగేజ్‌లోన్‌లు అందిస్తుమన్నారు. ఫిక్సడ్ డిపాజిట్‌ల అత్యధిక వడ్డీ రేట్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.సీనియర్ సిటిజన్లకు, 10 లక్షలు, 20 లక్షల వరకు అదనంగా వడ్డీ రేట్లు అందిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు అధికారులు ప్రజలకు దగ్గరగా ఉంటూ పారదర్శకంగా రుణాలు మంజూరు చేయడమే కాకుండా, తిరిగి చెల్లింపుల్లో సౌలభ్యం కల్పిస్తుమాన్నారు. దీంతో గ్రామీణ ప్రజలు తమ కలలను సాకారం చేసుకోవడమే కాకుండా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. మరిన్ని వివరాలకు మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న డీసీసీబీ బ్యాంకులో సంప్రదించాలని సూచించారు.

### 18వ తేదీ జరిగిన తప్పుడు ప్రచారం పై

# స్పందించిన లౌక్య శ్రీ హాస్పిటల్ యజమాన్యం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం అందిస్తున్న తమపై సోషల్ మీడియాలో కొన్ని పేపర్లు, చానళ్లు తప్పుడు వార్తలు ప్రచురించడం పట్ల లౌక్య శ్రీ హాస్పిటల్ యజమాన్యం తీవ్రంగా ఖండించింది. కొంతమంది వ్యక్తులు వాట్సాప్ గ్రూపుల్లో సోషల్ మీడియాలలో తప్పుడు కథనాలు పంపడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది తల్లిదండ్రులు మీరు గ్రామము లో ఇంత పెద్ద హాస్పిటల్ పెట్టి సేవ చేస్తున్నందుకు ఎంతో మంది తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వారు తెలిపారు. మా హాస్పిటల్లో అడ్మిట్ కాలేదు, కాళీ బదనాం చేయడానికి ఇదంతా తతంగం గైకనాలజిస్ట్ డాక్టర్ .లౌక్య శ్రీ, చిల్డ్రన్ స్పెషలిస్ట్. డాక్టర్ రాజేష్, హాస్పటల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎంగిలిపూలు బతుకమ్మ సంబరాలు

*(మొదటిపేజీ తరువాయి)*

ఆలయ సిబ్బంది, కొండకింద వైకుంఠ ద్వారం వద్ద, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. స్థానిక మహిళా మణులు బతుకమ్మను పేర్చి ఆటలాడారు. దేశంలో ప్రత్యేకం తెలంగాణా రాష్ట్ర బతుకమ్మ సంబరాలు, ఇప్పుడు ఉన్న తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయినప్పటి నుండి ఈ సంబరాలు ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు బతుకమ్మ చీరలు కూడా ఇవ్వడం గమనార్హం, ఈ బతుకమ్మ పండుగ కుల మత చిన్న పెద్ద తేడాలు లేకుండా అందరూ జరుపుకుంటారు, అందులో భాగంగా యాదగిరిగుట్ట పట్టణంతో పాటు యాదాద్రి కొండపైన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. బతుకమ్మను చెరువుల్లో కుంటల్లో వదిలిపెట్టి, మహిళలు గౌరమ్మను కొలిచారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


# మలిదశ ఉద్యమకారుడికి స్వాన్ భరోసా



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మట్టిపల్లి యాదగిరి ఆక్మసికంగా మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులకు స్వాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిళ్ళ సత్తిరెడ్డి ఆదేశాల మేరకు స్వాన్ సభ్యులు పార్థివ దేహానికి నివాళులర్పించి రూ.10వేల అందజేశారు. దశదిన కర్మ రోజు రూ.90వేలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో స్వాన్ వైస్ ప్రెసిడెంట్ మామిడి సుధాకర్ రెడ్డి, కన్నెబోయిన నర్సింహ యాదవ్, అధ్యక్షులు గూడూరు అంజిరెడ్డి, పులిజాల నర్సింగ్ రావు, కోఆర్డినేటర్ దామర ఉదయ్ కుమార్, గడ్డం నాగరాజు, పుల్లెంల నాగరాజు, కొత్త లింగయ్య, కొత్త దుర్గయ్య పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

### - సిఐ చరమందరాజు



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్: దొంగతనాల పట్ల సర్కిల్ పోలీస్టేషన్ పరిధిలో నివస్తిస్తున్న ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సిఐ చరమందరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్కిల్ పోలీస్టేషన్ పరిధిలో నివస్తిస్తున్న ప్రజలందరికి సిఐ చరమందరాజు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసి దొంగతనాల నివారణ గురించి కొన్ని ముఖ్య సూచనలు తెలియజేశారు.పండుగకు ఊరు వెళ్లేటప్పుడు ఇంట్లో విలువైన బంగారం,వెండి, నగదు ఉంచరాదని, సాధ్యమైనంత వరకు లాకర్లతో ఉంచడం గానీ వెంట తీసుకవెళ్లాలన్నారు. ఇంటి మెయిన్ తలుపుకు తాళం వేసి కర్టెన్‌ను అడ్డుగా ఉంచాలని, ఇంట్లో లైట్ వేసి ఉంచాలని, వరండాలో బట్టలు ఆరవేసి ఉంచాలన్నారు. పాలు పోసే వారికి పాలు వద్దని, పేపర్ వేసే వారికి పేపర్ వేయవద్దని చెప్పాలి. ఇరుగుపొరుగు వారిని ఇంటి వైపు గమనించాలని చెప్పాలన్నారు. బస్సులు ఎక్కే,దిగే క్రమంలో బ్యాగులు, జేబుల నుండి విలువైన వస్తువులను దొంగలించే ప్రమాదం ఉంటుంది కావున ప్రజలు జాగ్రత్తలు వహించాలన్నారు. ద్విచక్ర వాహనాలకు లాక్‌వేసి పార్కు చేయాలని, ఊరు వెళ్లే విషయాన్ని పోలీస్టేషన్‌లో తెలపాలని, ఇండ్లకు, కాలనీలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో జాగ్రత్తలను పాటించి దొంగతనాల నివారణలో పాలుపంచుకోవాలని ఆయన తెలిపారు.

# భక్తులకు అన్నప్రసాదం



నార్కెట్‌పల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీగోవిందమ్మ సమేత జగద్గురు శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సన్నిదిలో అమావాస్య పురస్కరించుకొని ప్రత్యేక పూజలు దేవస్థానం అర్చకులు ఉత్తరపెల్లి అనంతచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా చేశారు. అనంతరం భక్తులకు బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన రామోజీ నాగాచారి నిహారిక ఆధ్వర్యంలో అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యం ఫౌండేషన్ ఫౌండర్ గడగోజు సత్యనారాయణచారి, దుర్గారావు, ముంత సత్తెమ్మ పాల్గొన్నారు.

# పరిజ్ఞానం పెంపొందించి వైద్యం నేర్పించి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఆదర్శ పాఠశాలకు చెందిన సీనియర్ బైపిసి విద్యార్థినిలు సుమారు 21 మంది సిలబస్‌లో భాగంగా ఇంటెన్షిప్ కోసం ఆదివారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దావఖానకి వెళ్లారు. అక్కడ ఉన్న డ్యూటీ డాక్టర్ ఫౌజియా విద్యార్థుల మేధస్సును తెలుసుకొని వారికి వైద్య పరిజ్ఞానాన్ని పెంపొందించి సులభ భాషలో వైద్యాన్ని ప్రాక్టికల్‌గా విద్యార్థులకు బోధించారు. పది రోజుల పాటు కొనసాగే ఈ ఇంటెన్షిప్‌లో వైద్య సేవలకు సంబంధించిన పలు రకాల అంశాలపై విద్యార్థులు సమగ్రంగా నేర్చుకోనున్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ ప్రమీల, సునీత, మంగమ్మ తదితరులు ఉన్నారు.

# రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

## – బిఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి విమర్శ





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఎద్దు ఏడ్చిన అంశం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడవని బిఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి విమర్శించారు. ఆదివారం మదర్ డైరీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెండింగ్లో ఉన్న 8 పాత బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యాదగిరిగుట్టలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పాడి రైతులు ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాతనే నార్మూల్ సంస్థ ఎన్నికలు నిర్వహించడంతో పాటు పలు డిమాండ్ నెరవేర్చాలని కోరుతూ యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాడి రైతుల నిరాహార దీక్ష నిర్వహించారు. గత 40 సం.లుగా యాదాద్రి, చెర్వుగట్టు, వేముల కొండ, కీసర ఇట్టి దేవాలయాలకు పంపిణీ చేసే నెయ్యిని నిలిపివేయడం జరిగింది. ఇట్టి నెయ్యిని పంపిణీ వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత కొన్ని సం.లుగా ప్రభుత్వ హాస్టళ్ళకు పంపిణీ చేస్తున్న 12 వేల లీటర్ల పాలను నిలిపివేసినందున వెంటనే వాటిని పునరుద్ధరించాలనీ కోరారు. గత కొన్ని సం.లుగా మదర్, విజయ పేరుతో పంపిణీ చేస్తున్న పాల పదార్థాలను నిలిపివేయడం జరిగింది. అట్టి పాల పదార్థాలను వెంటనే పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఎమ్మెల్యేలు గత ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రభుత్వం నుండి 30 కోట్ల రూపాయల గ్రాంట్ ను, పెండింగ్‌లో ఉన్న రూ.4 ప్రోత్సాహం బిల్లును ఇప్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని అన్నారు. నార్మూల్ మదర్ డైయిరి 40 వేల మంది పాడి రైతులతో కూడుకున్న సంస్థ. ఇది రైతు సంస్థ కాబట్టి దీనిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పాక్స్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, నార్మూల్ డైరక్టర్లు మోతె సోమి రెడ్డి, మాజీ డైరెక్టర్లు ఒగ్గు బిక్షపతి, భాస్కర్ గౌడ్, పాల సంఘం చైర్మన్లు మారెడ్డి కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

## చావా ఫౌండేషన్, కోట ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం




భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ నిర్వహించు పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 124వ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని చావా ఫౌండేషన్ మరియు కోట ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలం పల్లెపాడు గ్రామం నందు నిర్వహించారు మరియు కోట ఫౌండేషన్ మెంబర్స్ కె.విజయ్ కుమారుడు కే అజయ్ మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని తుర్కపల్లి మండల ఎస్‌హెచ్‌ఓ తాకుద్దిన్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం నందు గ్రామ ప్రజలకు డాక్టర్ రాజ్ కుమార్ తీసుకున్న దీర్ఘకాలిక వ్యాధులు వాటి కొరకు తీసుకొనవలసిన జాగ్రత్తలను గురించి క్షుణ్ణంగా వివరించారు ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు ఉచితంగా వైద్యం పట్ల అవగాహన కల్పించడం చాలా మంచి ఆలోచనలని ఈ విధంగా గ్రామ ప్రజల కొరకు ఆలోచించి వారికోసం ఉచితంగా మధ్య శిబిరాలు నిర్వహిస్తున్నందుకుగాను డాక్టర్‌ని అభినందించారు తదనంతరం గ్రామ ప్రజలకు బిపి షుగర్ బిఎండి, న్యూరోపతి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు 150 మందికి పైగా పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ రాజకుమార్ తెలియజేశారు.

# పాడైపోయిన వాటర్ ఫిల్టర్‌కు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

## ప్రభుత్వం నూతన ఫిల్టర్‌ను ఏర్పాటు చేయాలి

## సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వర్కట్‌పల్లి గ్రామంలో పాడైపోయిన వాటర్ ఫిల్టర్‌కు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు నూతన వాటర్ ఫిల్టర్‌ను మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు ఆదివారం గ్రామంలోని పాడైపోయిన వాటర్ ఫిల్టర్ వద్ద మహిళలతో ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వాటర్ ఫిల్టర్ పాడైపోయి గ్రామంలోని అనేకమంది వృద్ధులు మహిళలు ప్రజలు ఇబ్బందులు పడుతున్న పాలకులు పట్టించుకోలేదని వాటర్ ఫిల్టర్ పాడైపోవడంతో గ్రామపంచాయతీ వరకు సుమారు అర్ధ కిలోమీటర్ నడిచి వారు నీరు తెచ్చుకోవడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వాటర్ ఫిల్టర్ కు మరమ్మత్తులు చేపట్టడంతో పాటు నూతన వాటర్ ఫిల్టర్ను ప్రభుత్వం మంజూరు చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయన్నారు గత ప్రభుత్వం అధికారులు, పాలకులు అనేకమార్లు చెప్పిన పట్టించుకోలేదని ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే కి ఈ విషయంలో విజ్ఞప్తి చేయడంతో దివిస్ కంపెనీ ద్వారా వాటర్ ఫిల్టర్ ను మంజూరు చేయిస్తానని హామీనిచ్చారని వెంటనే హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం గ్రామంలో ఒకే వాటర్ ఫిల్టర్ ఉండడంతో ప్రజలు అక్కడికి వెళ్లడానికి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నూతన వాటర్ ఫిల్టర్ ను మంజూరు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, నాయకులు మెట్టు రవీందర్ రెడ్డి, చేగురి నరసింహ, మాదుగుల వెంకటేశం, ఆకుల మారయ్య, గోగు కిష్టయ్య, స్థానిక ప్రజలు మహిళలు మీసాల గౌరమ్మ, సాయమ్మ,కందుకూరి బాలమ్మ,మీసాల అండాలు, యాదమ్మ, సిర్పంగి చంద్రమ్మ, పల్లెర్ల లక్ష్మమ్మ, మీసాల పార్వతమ్మ, సిర్పంగి దుర్గ, మానస, బంగారి దీప్తి, మీసాల వాసుదేవ్, బంగారు బుచ్చయ్య, మీసాల లచ్చయ్య, డప్పు శంకరయ్య, కానుగు శ్రీనివాస్, కందుకూరి అంజయ్య, పల్లెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి



చిట్యాల, మేజర్‌న్యూస్ : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలు ఆనాడు తెలంగాణలో నైజాం ప్రభుత్వం ప్రజలను దోచుకున్న విధానాలు ఒకే విధంగా ఉన్నాయని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్ అవిశెట్టి శంకరయ్యలు విమర్శించారు. శనివారం రాత్రి వనిపాకల గ్రామంలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల యాది సభలో పాల్గొని మాట్లాడుతూ ఆనాడు రజాకారుల పాలనలో నైజాం రాజు తెలంగాణ భూస్వాములను దొరలను దేశ్ముక్కులను అండగా చేర్చుకొని గ్రామాల్లో ప్రజల చేత వెట్టి చేపిస్తూ ప్రశ్నించే వాళ్ళ ప్రాణ, మానాలను తీస్తూ చిత్రహింసలకు గురిచేస్తుంటే భరించలేక ప్రజలు తిరుగుబాటు చేసి ఎర్రజెండా నాయకత్వంలో భూమి బుక్తి వెట్టి చాకిరి నుండివిముక్తి కావడానికి 4,000 మంది ప్రాణ త్యాగం చేశారని అన్నారు ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో నడుస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులను అండగా చేర్చుకొని ప్రజలపై పన్నుల భారాలు మోపుతూ విద్యా వైద్యంతో పాటు భూమి నుండి ప్రజలను దూరం చేసే కుట్రలు చేస్తూ శ్రమ దోపిడీ చేస్తూ ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని దీనికి వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని ప్రజా కంటక ప్రభుత్వాలకు తగిన విధంగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు అనంతరం వనిపాకల గ్రామానికి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరులు మేడి మారయ్య పెద్ద బోయిన బాలయ్యలతోపాటు ప్రజా పోరాటాల్లో పనిచేస్తూ అమరులైన మేడి రవి శంకర్ రెడ్డి సత్తయ్య బిక్షంలకు జోహార్లు అర్పిస్తూప్రజానాట్యమండలి కళాకారుల చేత అనేక రకాల పాటలు దృశ్య ప్రదర్శనలతోప్రజలను చైతన్య పరిచారు. బర్రె మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట సరోజ, మల్లం మహేష్, బొడ్డుపల్లి వెంకన్న, ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, వీర్లపల్లి ముత్యాలు, సిపిఎం పార్టీ మండల నాయకులు గుడిసె లక్ష్మీనారాయణ, బాబురావు, ప్రజానాట్యమండలి కళాకారులు స్వామి, వెంకన్న, లింగస్వామి పాల్గొన్నారు.

# కనకదుర్గ అమ్మవారికి తొలి చీరే, సారె సమర్పణ



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా చిట్యాల పట్టణ పద్మశాలీలు ఆదివారం అమ్మవారికి చేనేత పట్టుచీర, సారెను సమర్పించారు. హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పల్లకిలో అమ్మవారి చీరతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. కోలాటం, భజన, భాజా భజంత్రీలతో శోభాయాత్ర కన్నుల పండుగగా జరిగింది. అమ్మవారి దేవాలయానికి చేరుకొని దేవస్థానం చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ కు భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు జెల్లా మనోహర్, ప్రధాన కార్యదర్శి గంజి వెంకటేశం లు చీరె, సారెను సమర్పించారు.అమ్మవారి చీర దాత చేపూరి శ్రీనివాస్ శోభ దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. నవరాత్రి ఉత్సవాల ప్రారంభం రోజున పద్మశాలీలు సమర్పించిన బంగారు రంగు చేనేత పట్టు చీరలో కనకదుర్గ అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి కుకుడాల గోవర్ధన్, గౌరవ సలహాదారులు జెల్లా సత్తయ్య, వలకీర్తి రమేష్, గంజి కృష్ణయ్య,గంజి సుధాకర్, రాపోలు లక్ష్మయ్య, గంజి అంజయ్య, మిర్యాల ప్రకాష్, గంజి గోవర్ధన్ వనం అంజయ్య, జెల్లా రమేష్, తడక మురళి, కస్తూరి కృష్ణమోహన్, మిర్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పట్టణంలోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిది. 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా త్వజించిన త్యాగశీలి..స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ. దశాబ్దాల తెలంగాణ కల సాకారమైన వేల ఆ స్వప్నాన్ని మాత్రం ఆయన చూడలేక పోయారు. ఉద్యమాలతోపాటు ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజాసేవ కోసం తపించారు. వారి స్ఫూర్తితో వారి ఆశయ సాధనలో ప్రతీ ఒక్కరం భాగస్వాములం కాలవని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ పితామహుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ



సాధనకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పేర్కొన్నారు. ఈ రోజు మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి వారి వర్ధంతి సందర్బంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహ రెడ్డితో కలిసి నల్లమోతు భాస్కర్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ రోజు వారి వర్ధంతి సందర్బంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రజా పోరాట యోధుడు మన కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. 1969లో ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి ఎందరో తెలంగాణ ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు. ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు సాగిన సుధీర్ఘ ఉద్యమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నో సేవలు అందించారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ సారథ్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆయన నివాసంలోనే పురుడు పోసుకుందన్నారు. రాష్ట్ర సాధన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ఆ మహనీయుడిని సమున్నతంగా గౌరవించిందని చెప్పారు. ట్యాంక్ బండ్ వద్ద వారి విగ్రహం ఏర్పాటు చేసింది, వారి పేరు హార్టికల్చరల్ యూనివర్సిటీకి పెట్టిందని గుర్తుచేశారు. తెలంగాణ పోరాటంలో, తొమ్మిదిన్నరేండ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన స్ఫూర్తి ఇమిడివుందని నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. కార్యక్రమములో పద్మశెట్టి కోటేశ్వర రావు, పెండ్యాల పద్మ, తిరందాస్ విష్ణు, శిరసనగండ్ల ఈశ్వర్ చారి, కూరపాటి సాంబశివ రావు, ఆంజనేయులు, కిరణ్, డాక్టర్. అంజయ్య, కిరణ్, చిలుకూరి శ్యాం, బావండ్ల పాండు, చిలుకూరి బాలు, పద్మశాలి సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొలి,మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, మిర్యాలగూడ పట్టణ పద్మశాలి సంఘం కన్వీనర్ పున్నా రాములు, మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంఘం, అధ్యక్షుడు పిల్లల మర్రి రవికుమార్, గౌరవాధ్యక్షుడు తీరందాసు వేణు, కస్తూరి ప్రభాకర్, జాడి రాజు, రాపోలు పరమేష్, మాలోత్ దశరథ్ నాయక్‌లు అన్నారు. ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని చేనేత సంఘం, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక బీసీ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేశారని, గవర్నర్ పదవిని తృణప్రాయంగా త్యాగం చేశారని చెప్పారు. చేనేత సంఘం బలోపేతంతో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్రను నేటి తరానికి వివరించాలని, ఆయన కోరుకున్న అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటు పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పున్న దయాకర్ నక్క సత్యం, చిలుకూరి అశోక్, దువ్వ శేఖర్, బీసీ జేఏసీ కో కన్వీనర్లు దాసరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్, ఈశ్వర చారి పాల్గొన్నారు.





**హాలియా :** హాలియా మండల కేంద్రంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు పద్మశాలి సంఘం అధ్యక్షులు కుకుడాల ఆంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నామని సుధాకర్, చెరుకుపల్లి ముత్యాలు, కొంగరి శ్రీను, గడ్డం కృష్ణ, గడ్డం శ్రీను, ముసని యాదగిరి, గద్దె నాగరాజు, పొదల కృష్ణ, మంగయ్య, కుకుడాల నరేష్, సంతోష్, గుజ్జరి నవీన్, అయిటిపాముల శ్రీను, కుకుడాల వెంకటేశ్వర్లు, నామని ఆనంద్, కోటి తదితరులు పాల్గొన్నారు.



**మోత్కూర్ :** బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశ య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఆదివారం లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి సందర్భంగా మోత్కూరు లో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ తన చిన్నతనం నుంచే ఉద్యమాల లక్షణాలను అలవర్చుకొని పేద ప్రజల కోసం నిరంత రం కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వే షన్ సాధన సమితి పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, మండల నాయకులు మర్రి కమల్ నాథ్, వల్లపు రాజు, బిరుదు శ్రీనివాస్, ఏ.రాజు, శ్రీకాంత్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో...**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ముద్దుబిడ్డ, ప్రజాక్షేమమే తన లక్ష్యంగా భావించిన జాతిపిత కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ చౌరస్తా వద్ద ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి సంఘం అధ్యక్షులు కూరపాటి రాములు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎలగందుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పసునూరి యాదయ్య, జల్ది సత్యనారాయణ, జోగు రామచంద్రం, కోశాధికారి నోముల రమేష్, పోచం రాజు, తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య,పోచం కన్నయ్య, చేనేత సహకార సంఘం కార్యదర్శి గంగుల నర్సయ్య, వేముల నర్సయ్య, చుంచు లక్ష్మయ్య, పెండెం శ్రీనివాస్, వంగరి రాములు, కొక్కుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొని 1952లో ఎమ్మెల్యే చట్టసభకు ఎన్నికైన నాటి నుండి తన జీవితాంతం ప్రజల హక్కుల కొరకు మన ప్రాంత అభివృద్ధి కొరకు పాటు పడిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. బండరామారంలోని తన నివాసంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి 13వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, పులుసు యాదగిరి గౌడ్, తునికి సాయిలు, పులుసు వెంకటనారాయణ గౌడ్, గోపగాని వెంకన్న, గ్రామ నాయకులు కొల్లూరి మహేందర్, ఆకారపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



**నేరేడుచర్ల :** ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం



పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పద్మశాలీ సంఘం అధ్యక్షులు గుర్రం మార్కండేయ, మండల పద్మాశాలీ సంఘం అధ్యక్షులు పిల్లలమర్రి పుల్లారావు, మాజీ జడ్పీటిసి ముశం నరసింహా, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడులు కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక తెలంగాణ కొరకు మనమందరం అంకితభావంతో పనిచేయాలని కోరారు.కార్యక్రమంలో ఆకారం వెంకటేశ్వర్లు, సుందరయ్య, రాపోలు నవీన్‌కుమార్, సరికొప్పుల నాగేశ్వరరావు, చామకూరి వీరయ్యగౌడ్, కొమర్రాజు లక్ష్మయ్య, బుడిగ చంద్రయ్యగౌడ్, కొమర్రాజు వెంకట్, కాలం నాగయ్య, పద్మశాలీ సంఘం నాయకులు చెరుకుపల్లి నరసింహా, రెబ్బ రమేష్, చిలువేరు సోమశేఖర్, గూడురు చంద్రయ్య, చిట్టిపోలు ఉపేందర్, ఏలే శివ, కొండా బాలకృష్ణ, యరమాద పెద్ద సైదులు పాల్గొన్నారు.

**నల్గొండ :** ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ 13వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ



పట్టణ కేంద్రంలో పాల కేంద్రం వద్ద విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మాజీ మంత్రివర్యులు నల్లగొండ జిల్లాలో చినకొండూరు నుండి రెండుసార్లు భువనగిరి నుంచి అసెంబ్లీ ఎన్నికై ఉమ్మడి నల్గొండ జిల్లాకు సుప్రసితుడిగా ఉన్నటువంటి కొండా లక్ష్మణ్ బాబుజికి పేరుమీద జిల్లాను ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాబుజి తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని పద్మశాలి సంఘాలు కుల సంఘాలు అన్ని సంఘాలు బీసీ సంఘాలు ముక్తకంఠంతో కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పుట్ట వెంకన్న గౌడ్, జిల్లా కార్యదర్శి నాగరాజ్ గౌడ్, పద్మశాలి చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి బిక్షమయ్య, నేత జెల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొసంగి వెంకటేశ్వర్లును పరామర్శించిన ఎమ్మెల్యే



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల కేంద్రంలో కొట్టాల గ్రామ వాస్తవ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొసంగి వెంకటేశ్వర్లు ఇటీవల నల్గొండలో గుండె శాస్త్రచికిత్స చేయించుకొని కొట్టాల నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కుందూరు వెంకట్ రెడ్డి, కాకునూరి నారాయణ, గౌని రాజారమేష్ యాదవ్, పాండు నాయక్, రావుల శ్రీనివాస్ యాదవ్, రావుల రాంబాబు, సర్దార్, నర్సింహా, అమరయ్య, గౌస్, కాశయ్య, లక్ష్మయ్య, బ్రహ్మాచారి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీతయ్యను పరామర్శించిన పులుసు యాదగిరి గౌడ్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బండరామారం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్యను తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మెన్ పులుసు యాదగిరి గౌడ్ కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట తుంగతుర్తి దేవాలయ కమిటీ మాజీ చైర్మెన్ పులుసు వెంకటనారాయణ గౌడ్, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి తునికి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : కురిమిళ్ళ బిక్షం రిటైర్డ్ ఏఎస్ఐ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పలువురు స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బిక్షం కుటుంబ సభ్యులు ఆయన జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు మాట్లాడుతూ పోలీసు శాఖలో ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన రిటైర్‌మెంట్ అయిన తరువాత కూడా సామాజిక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కొరిమిళ్ళ కళావతిబాయ్, కె రఘురాం మూర్తి అపర్ణ, లక్ష్మణ్ స్వాతి, కొప్పు రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ ముందు ధర్నా



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : వికలాంగులకు నెలకు రూ.6వేలు ఫించన్ పెంచాలని డిమాండ్ చేస్తూ చౌడంపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి గ్రామ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫించన్లు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పుడు తుంగలో తొక్కడం సమంజసం కాదన్నారు. తక్షణమే ప్రభుత్వం ఫించన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెర్కుపల్లి వేణు మాదిగ, చెర్కుపల్లి నాగరాజు మాదిగ, చెర్కుపల్లి విష్ణు, జెరిపోతుల బిక్షమయ్య, నర్సింహ, మేడి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను బలోపతం చేయడం ఎంతో అవసరం

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నెమ్మాని గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండిట్ గోవర్ధన చారి పదివి విరమణ సందర్భంగా మాజీ



ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ఎంతో అవసరమన్నారు. అనంతరం గోవర్ధనచారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా సంఘం నాయకులు బాసిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎన్ వెంకటేశం, ఎనుగు శ్రీనివాస్‌రెడ్డి, సామ రామచంద్రారెడ్డి, నీరజ తదితరులు పాల్గొన్నారు.

# పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే వేముల



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుడు మట్టిపల్లి యాదగిరి గుండెపోటుతో మృతి చెందగా వారి పార్థివ దేహం వద్ద నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణ కేంద్రానికి చెందిన సొల్లేటి శివ అనారోగ్యంతో మృతి చెందగా అదేవిధంగా పద్మశాలి బీద కుటుంబానికి చెందిన చిలుకూరి సక్కుబాయి వారి పార్థివదేహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బత్తుల ఊశయ్య, కన్నబోయిన సైదులు యాదవ్, గుడుసు శశిధర్ రెడ్డి, మంటిపల్లి శ్రీనివాస్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, జెరిపోతుల భరత్ గౌడ్, జొన్నలగొడ్డ రాజశేఖర్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

# 9వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం

## -ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజుగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో కోమటి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 9వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మునుగోడు ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజుగోపాల్ రెడ్డి పాల్గోని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించి కోమటి రెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఆయన కంటి వైద్య పరిక్షలు చేయించుకుంటున్న తీరును పరిశీలించారు. వైద్య పరీక్ష లు చేయించుకున్నా వారిలో ఎంతమంది ఎంపిక అవుతున్నారని వైధ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫినిక్స్ ఫౌండేషన్ , శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచితకంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన లభిస్తుందని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికే నిర్వహించిన 8వైద్య శిబిరాలల్లో 5789 మందికి వైద్యపరిక్షలు నిర్వహించి 1248 మందికి కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం వైద్య పరిక్షలకు వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కల్పించి స్వయంగా భోజనం వడ్డించారు. వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కేట్ కమిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, నియోజకవర్గ కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మండల, పట్టణ అధ్యక్షులు బోయ దేవెందర్, సుర్వి నర్సింహ, రామాలయ చైర్మన్ బోబ్బిళ్ళ మురళి, బోంగు జంగయ్య, బత్తుల విప్లవ్, మొగుదాల రమేష్, ఉప్పు బద్రయ్య, మాజీ కౌన్సిలర్లు సైదులు, బాబా షరీఫ్,కామిశెట్టి భాస్కర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకోండ భార్గవ్, ఆవుల రాజు, మొగుదాల వెంకటేష్, వినయ్, హన్నుబాయ్, స్వామి పాల్గోన్నారు.

# దసరా సెలవుల్లో తగు జాగ్రత్తలు పాటించాలి

## – భాజపా పట్టణ కమిటి అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : దసరా పండుగా సందర్భంగా పలు పాఠశాలలకు, కళాశాలలకు సెలువలు ప్రకటింంచిన నేపథ్యంలో విద్యార్థుల తల్లి దండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని భాజపా పట్టణ కమిటి అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ప్రకటనలో తెలిపారు. ఆమే మాట్లాడుతూ.. తల్లిదండ్రులు విద్యార్థులకు ద్విచక్రవాహనం ఇచ్చి రోడ్లపై పంపించకూడదని అన్నారు. 18సం॥రాల వయస్సు నిండిన పిల్లలకు మాత్రమే ద్విచక్ర వాహనాలు ఇవ్వలని తల్లిదండ్రులకు సూచించారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు అపై నలుగురు ప్రయాణించి పాదాచారులకు భయబ్రంతులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. అధిక ప్రమాదాలు అతి వేగం వల్లె సంభవిస్తున్నట్లు అన్నారు. జాతియ రహదారిపై దసరా సెలువుల సందర్భంగా అధిక ట్రాఫిక్ ఉండే ఆస్కరం ఉంటుంది కావున విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇచ్చి ప్రమాదం కోని తెచ్చుకోవద్దు అని అన్నారు. విద్యార్థులు మత్తు పానియాలకు బానిసలైయ్యే ప్రమాదం పోంచి ఉన్నందున పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తల్లిదండ్రులకు సూచించారు.

# భారీ వర్షానికి జలమయమైన రహదారి



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: రాత్రి కురిసిన భారీ నేరేడుచర్ల – జాన్‌పహడ్ రహదారి జలమయమైపోయింది. నేరేడుచర్లకు నర్సయ్యగూడెంకు మధ్య గంగగుడి దగ్గర ఉన్న కాల్వ రహదారిపై నుండి నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నది. కాల్వ పొంగిపొర్లి రోడ్డు పైకి నీళ్లు రావడంతో వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. జిల్లా కలెక్టర్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ తీసుకుని బ్రిడ్జిని కొంచెం ఎత్తు పెంచి నిర్మించడం వలన వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మహిళా రైతు కుటుంబాన్ని ఆదుకుంటాం



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : మహిళా రైతు దస్సి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని గోన్యతండాకు చెందిన పాతూలోతూ దస్సి అనారోగ్యంతో మృతి చెందడంతో వారు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ తరపున దస్సీ కుటుంబ సభ్యులకు రూ. 2లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబురాలు



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియాలోని శ్రీశ్లోక స్కూల్‌లో బతుకమ్మ పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాలియా మున్సిపాలిటి కమీషనర్ మందడి రామదుర్గారెడ్డి హాజరై వారు మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు తెలంగాణ నిలయమైతే అందుకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ. ఇదొక పూల పండుగ. ఎక్కడా లేని విధంగా ప్రకృతిని పూజించే పండుగ. ఈ పండుగ అంటే ఆడపిల్లలకు చాలా ఇష్టం. పేద ధనిక తేడాలు లేకుండా అందరూ కలిసిమెలిసి అడుతూ పాడుతూ బతుకమ్మని కీర్తిస్తూ జరుపుకునే పండుగ అని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన శ్లోక స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించి, విద్యార్థుల తల్లులు తెచ్చిన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోక స్కూల్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు పాల్గొని బతుకమ్మ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, కుకుడాల సంతోష్, కుకుడాల నరేష్, గుజ్జరి నవీన్, ప్రిన్సిపాల్ ఫహ సిద్ధికి, ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.



**మునగాల :** తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి సాంప్రదాయానికి పెద్దపీట బతుకమ్మ పండుగని మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్య నారాయణ అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తమ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా బతు కమ్మ పండుగ నిర్వహిస్తున్నారు. అని అలాగే తమ కుటుంబం 45 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఈ బతుకమ్మ పండుగ కార్యక్రమంలో పాల్గొంటున్నామని అలాగే తమ ఇంటి ఆడపడుచులు వివాహాలు అయి తమ అత్తారింటికి వెళ్లినా ఎక్కడ ఉన్నా క్రమం తప్పకుండా నాటి నుంచి నేటి వరకు తమ పుట్టిన ఊరు అయిన నరసింహా పురం గ్రామంలో నిర్వహించే బతుకమ్మ పండుగ కార్యక్రమంలో పాల్గొనడం ఆనవాయితీగా వస్తోంది అని అలాగే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అని గతంలో కొన్ని సామాజిక వర్గాల వారే ఈ కార్యక్రమంలో పాల్గొనే వారని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అన్ని కులాల వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని మరింత సంబరాలు జరుపుతున్నారని గ్రామంలోని మహిళలు యువతులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామంలో శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మంటపం ప్రాంగణంలో కోలాహలంగా సాంప్రదాయ పద్ధతిలో భక్తి శ్రద్ధలతో పాటలు పాడుతూ బతుకమ్మ విశిష్టత నేటి తరం యువతులకు కొత్తగా వచ్చిన కోడళ్లకు తెలుపుతూ నేడు మొదటి రోజు అయిన ఎంగిలి పువ్వు బతుకమ్మను తయారు చేసి మిగిలిన వారికి ఆదర్శంగా నిలవడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ కుటుంబ సభ్యులు వేమూరి రమాదేవి, సోదరీమణులు వెంకటకుమారి దాములూరి క్రిష్ణకుమారి పాల్గొన్నారు.



**మునుగోడు :** బతుకమ్మ పండుగ తెలం గాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని మునుగోడు తాజా మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న అన్నారు. మహిళల ఆడబిడ్డల పండుగ అయిన ఎంగిలి పూల బతుకమ్మ వేడుకను పురస్కరించుకుని ప్రతి ఏటా మరిదిగా కుటుంబ సభ్యులు అతి పెద్ద బతుకమ్మతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కుటుంబ సమేతంగా పాల్గొని, పెద్ద బతుకమ్మను తయారు చేసి గ్రామస్తులతో కలిసి సంబరాలు జరుపుకో వడం ఆనందంగా ఉంటుంది అని తెలిపారు. ఎంగిలి పూల బతుకమ్మను కుటుంబ సభ్యులు కలిసి తయారు చేసిన అతి పెద్ద బతుకమ్మ స్థానిక ప్రజలను ఆకట్టుకోవడం ఆనందంగా ఉన్నదన్నారు. అనంతరం రంగురంగుల పూలతో కళకళలాడిన ఈ భారీ బతుకమ్మను చూసేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ చుట్టూ ఆడిపాడి ఆనందాన్ని పంచుకున్నారు.

**వలిగొండ :** ఒక్కేసి పువ్వేసి చందమామ. ఒక్కజాములాయే చందమామ అంటూ



మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులు ఉపవాసం ఉండి రంగు రంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం వాడవాడలా ఆలయాల వద్ద బతుకమ్మలను పెట్టి ఆడగా, పాటలు పాడుతూ గౌరమ్మను కొలుస్తూ బతుకమ్మల చుట్టూ తిరిగారు ఆలయాలు, వీధులన్నీ మార్మోగాయి. పెద్దఎత్తున మహిళలు యువతులు తరలివచ్చి బతుకమ్మ ఆటపాటలతో హోరెత్తించారు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్న అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

**నల్గొండ ప్రతినిధి :** మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి కంచర్ల



రమాదేవి ఆధ్వర్యంలో వీటి కాలనీ ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్న ఎంగిలిపువ్వు బతుకమ్మను వీటి కాలనీలోని కే.బి.ఆర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ మాజీ శాసనసభ్యుడు కంచర్ల భూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. పలువురు మహిళా నాయకులు, యువతులు, బాలికలు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు. తంగేడు, జిల్లేడు, బంతి, చామంతి, గడ్డి పువ్వు, తదితర తిరొక్క పూలతో రీతైన తీరులో బతకమ్మలను చూడ ముచ్చటగా పేర్చి, తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడి కోలాటాలు వేశారు. అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగిన ఈ బతుకమ్మ వేడుకలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా కంచర్ల రమాదేవి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అంటేనే బతుకమ్మ అని, తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలలో బతుకమ్మకు అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు. ముఖ్యంగా మహిళలు ఈ తొమ్మిది రోజుల బతుకమ్మ రూపంలో గౌరమ్మను అతి భక్తిశ్రద్ధలతో పూజిస్తారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగకు అత్యంత ప్రాముఖ్యత కల్పించిన, నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా మన బతుకమ్మ పండుగకు గుర్తింపు తెచ్చిందని అన్నారు. ఈ వేడుకల్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, సింగం లక్ష్మి, యాట జయప్రద రెడ్డి, కేతిరెడ్డి కవిత, శ్రీపాద జ్యోతి, తిప్పర్తి నల్లగొండ మహిళా అధ్యక్షులు కోంద్రస్వరూప, కొప్పోలు విమలమ్మ, మాజీ కౌన్సిలర్ రావుల రేణుక శ్రీనివాసరెడ్డి కున్ రెడ్డి సరోజ, కాసం శోభారాణి శేఖర్, కంచర్ల విజయరెడ్డి, ఝాన్సీ, గాదె లక్ష్మి కంచర్ల వినోద, చంద్రకళ, నవనీత, బండ అరుణ, రీతిరాణి, ఊట్కూర్ కుసుమ కుమారి, కిష్టపల్లి సరస్వతి, పబ్బత్ రెడ్డి విజయ, దేప విమల, రేగట్ట మంజుల, కొండి లక్ష్మీ, సంధ్య, వజ్రమ్మ, సయ్యద్ జాఫర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, గోపి, యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులో ఎస్వీ ఛారిటబుల్



ట్రస్ట్ ఆధ్వర్యంలో మొదటి రోజు ఆదివారం బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలందరూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను పూజించి బతుకమ్మ ఆటపాటలతో మహిళలందరూ ఉత్సహాంగా గడి పారు. ఈ సందర్భంగా కోతి సాయిశరణిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పూల పండుగ బతుకమ్మ అని, తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అన్నారు. ఆనవాయితీగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో



బతుకమ్మ పండుగ సంబరాలు ఆదివారం ఎంగిలి పువ్వుల బతుకమ్మతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మహిళలు, యువతులు రంగురంగుల పువ్వులను కోసుకొచ్చి బతుకమ్మలను పేర్చి ఇంట్లో గౌరీ మాతను నెలకొల్పి రంగు రంగుల దుస్తులతో, మిరు మిట్లు గొలిపే పట్టు చీరలతో ముస్తాబై బతుకమ్మలను ఊరేగింపుగా ఉయ్యాలలు ఊగుతూ, నాట్యం చేస్తూ భజనలు, కోలాటాల నడుమ బతుకమ్మ ప్రాంగణాల వద్దకు చేరుకుని అందరూ ఒక్కచోట చేరి సామూహికంగా బతుకమ్మ పాటలతో ఆడిపాడుతూ బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. బతుకమ్మ ఆడిన అనంతరం నిమజ్జనం చేయడం కొరకు కావలసిన ఏర్పాట్లు ఊరి చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్‌లను గ్రామపంచాయతీ కార్య దర్శులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, మహిళలు, యువతులు, బాలబాలికలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా







నిర్వహించారు. 34 గ్రామపంచాయ తీలలో బతుకమ్మ వేడుకలు మహిళలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు సెలవులు రావడంతో, అదేవిధంగా దూర ప్రాంతంలో ఉన్న బంధువులు, ఆడపడుచులు రావడంతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొన్నది. మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వందలాదిమంది బతుక మ్మ వేడుకల్లో పాల్గొన్నారు. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంతోపాటు గోడకొండ్ల రచ్చబండ దగ్గర బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. వివిధ పార్టీల నాయకులు, అధికారులు చింతపల్లి మండల ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడివో సుజాత, మాజి జెడ్పిటిసి కంకణాల ప్రవీణా వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాల్ ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు, చింతపల్లి సాయి బాబా గుడి చైర్మన్ మంచికంటి ధనుంజయ పావని దంపతులు, చింతపల్లి మండల ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

సూర్య



## ఆర్థిక సాయం అందజేసిన జెల్లా పరమేష్ గౌడ్



రాజపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బేగంపేట గ్రామంలో నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన బల్ల సత్యనారాయణ ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను సామాజికవేత్త, జెల్లా ఫౌండేషన్ చైర్మన్ జెల్లా పరమేష్ గౌడ్ పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ లేగల శ్రీలత, జెల్ల రవి, తులసి భాస్కర్, మూల రాములు, జెల్లా బాల నరసయ్య, ప్యాట నర్సమ్మ,రంగ బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## గెల్లి రవి కుటుంబానికి ప్రజాజీవితంలో మంచి భవిష్యత్తు ఉంది

### – గెల్లి అప్పారావు దంపతుల మరణం బాధాకరం

### వారి సేవలను ప్రశంసించిన మంత్రి ఉత్తమ్



హుజూర్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్ ః డిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి కుటుంబానికి ప్రజాజీవితంలో మంచి భవిష్యత్తు ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఇటీవల అనారోగ్య కారణాల చేత రోజుల వ్యవధిలో మృతి చెందిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గెల్లి అప్పారావుఅరుణ దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి గెల్లి అర్చనరవి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ గెల్లి అప్పారావుతో ఉన్న సన్నిహితం గుర్తుచేసుకున్నారు. వ్యాపార,సేవారంగంలో గెల్లి అప్పారావు కుటుంబం చేసిన సేవలను కొనియాడారు. అప్పారావు కుటుంబానికి అన్ని విషయాలలో అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గెల్లి అర్చనరవి కుటుంబసభ్యులు, కాంగ్రెస్ నాయకులు,రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మున్సిపాలిటి పరిధిలోని శివాజీనగర్‌కు చెందిన ఇంజమూరి చంద్రయ్య ఇటీవల మృతి చెందడంతో మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు యామిని వీరయ్య ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. కార్యక్రమంలో రెడపంగు నాగయ్య, నందిపాటి నరసింహా, కాసాని సైదులు, ఇంజమూరి సైదులు,శ్రీను, వడ్డెగాని సైదులు పాల్గొన్నారు.



## ఆత్మహత్యలు చేసుకోవద్దు సమస్యను పరిష్కరించుకుందాం

### జెపిసి రాష్ట్ర అధ్యక్షులు పులి లక్ష్మయ్య



సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తూ జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులు తాల లేక ఇటీవల ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగి మధుసూదన్‌ని తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పులి లక్ష్మయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వలన ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని మనోధైర్యంతో సమస్యలను ఎదుర్కొని పోరాటం చేయాలని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి త్వరగా పెండింగ్‌లో ఉన్న జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని మీ అందరికీ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ ఉపాధ్యక్షులు శివశంకర్, సూర్యాపేట జిల్లా జేఏసీ అధ్యక్షులు చీకూరి అశోక్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఎండి జహీర్, జిల్లా జేఏసీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి దశరథ జిల్లా జేఏసీ జాయింట్ సెక్రెటరీ బొజ్జ నిరన్ కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ పోలేపాక నవీన్ కుమార్, సభ్యులు అరవింద్, అరుణ్ కుమార్, బిక్షం, సైదులు, అరవింద్ కుమార్, కొత్తపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా భవనాన్ని ప్రారంభించిన కోమటి రెడ్డి రాజుగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్ న్యూస్ ః మండల పరిధి దండుమల్కాపురం గ్రామంలో నీటి ఎద్దడి నివారించడానికి ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ యాజమాన్యం సహకారంతో 60,00,000 వ్యయంతో అభివృద్ధి చేసిన రెండు ఊట బావులను మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజుగోపాల్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ యాజమాన్యం సహకారంతో పారిశ్రామిక పార్క్‌లో ఒకటి, మల్కపురం గ్రామంలో మరోక ఊట బావిని అభివృద్ధి చేశారు. ఈ ఊట బావుల నిర్మాణానికి సహకరించిన ఐఒసిఎల్ సిబ్బందికి ఎమ్మెల్యే రాజుగోపాల్ రెడ్డి పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. అనంతరం శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. మండల పరిధి దండుమల్కపురం గ్రామంలో 10,00,000 లు వెచ్చించి నిర్మించిన మహిళా భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి. ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మండల, పట్టణ అధ్యక్షులు బోయ దేవెందర్ , సుర్వి నర్సింహ తదితరులు పాల్గోన్నారు.

## విద్యుత్ అంతరాయం

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండల పరిధిలో సోమవారం యాద్గర్పల్లి విలేజ్‌లో కొత్త సబ్ స్టేషన్ కు వచ్చు 33కేవీ ఉట్లపల్లి ఫీడర్ నుంచి కొత్త లైన్ ఎరెక్షన్ పనులు చేయుచున్నందున, ఊట్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల యాద్గార్పల్లి, ఊట్లపల్లి, కాల్వపల్లి, గ్రామాలకు ఇండస్ట్రియల్– 2' ఫీడర్ పరిధిలో ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నాం 02.00 గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేయబడును కావున దయచేసి గృహ, వాణిజ్య, వ్యవసాయ, పరిశ్రమల వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని రూరల్ ఏఈ బి.అమర్ సింగ్ కోరారు.

## రైతుల పక్షాన పోరాటం చేస్తే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

### – బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య

### – బిజెపి నాయకుల అక్రమ అరెస్ట్




మునుగోడు, మేజర్‌న్యూస్ : రైతుల పక్షాన పోరాటం చేస్తే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య మండిపడ్డారు. హైదరాబాద్ చుట్టుపక్కల ట్రిబుల్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు అండగా ఆదివారం పార్టీ ఆదేశాల మేరకు హైదరాబాద్‌కు వెళ్తున్న మునుగోడు మండల బిజెపి నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించే వరకు బీజేపీ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి నరేందర్ గౌడ్, జిల్లా నాయకులు కర్నాటి లింగయ్య, నీరుడు రాజారాం, మండల ప్రధాన కార్యదర్శిలు అక్కెనపల్లి సతీష్, పందుల యాదయ్య, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఒడిగ స్వామి, దళిత మోర్చా మండల ఉపాధ్యక్షులు పెరుమాల శ్రీరామ్, బూత్ అధ్యక్షులు పోలే వెంకటేశ్వర్లు, గోలి నాగేందర్, సందీప్, కడారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక జిల్లా ఇంచార్జ్ చెన్న కిష్టయ్యకు ఎమ్మెల్యే సన్మానం





భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా సూర్య దినపత్రిక జిల్లా ఇన్చార్జ్ అంబటి చెన్న కిష్టయ్య ఆదివారం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యను, యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడును కలిసి శాలువా కప్పి సన్మానం చేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఏసిపి శ్రీనివాస్ నాయుడు చెన్న కిష్టయ్యకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి సమస్యలను వెలికి తీసి వార్త రూపకంగా వ్రారాసి ప్రజలకు అందిస్తున్న సూర్య దినపత్రికకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.